10వ పాఠం నవంబరు 28-డిశంబరు 4

ప్రవచించే అధికారము - సందర్భ శుద్ధి

సబ్బాతు మధ్యాహ్నము : **నవంబరు 28**

ఈ వారమునకు చదువ వలసిన వచనములు : నిర్గమ 4:10-16; లూకా 8:22-25; యోహాను 3:1-10; అపొ.కా. 16:25-34; 1కొరింథి 5:1-5; లూకా 7:28.

కంఠతవచనం : "ఎందుకనగా దేవుని వాక్యము బలము గలదై రెండంచులుగల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది" (హెబ్రీ 4:12).

నవంబరు 9, 1981నే గంటర్‌స్క జాయిస్క కమ్యూనిస్టు దేశమైన తూర్పు జర్మనీలో ఒక టివి కార్యక్రమములో పాల్గొని బెర్లిన్ గోడ ఏవిధముగా కూలిపోయిందో కొన్ని మాటలతో వివరించాడు. అతడు తూర్పు జర్మనీ దేశ అధికార ప్రతినిధిగా అక్కడ ప్రసారము చేయబడుచున్న ఒక టెలివిజన్ కార్యక్రమములో పాల్గొనుచూ స్కచేయిస్కీ కొంచెము గందర గోళము సృష్టించే వ్యాఖ్యానము ఒకటి చేసాడు. తూర్పు జర్మను దేశపు పౌరులు పశ్చిమ ఐరోపా దేశాలను సుదీర్ఘమైన, ఎంతో కష్టముతో కూడిన వివిధ విధానాలను గైకొనుచు సరియైన వీసాలను లేక వేరే దేశాలకు వెళ్ళే అనుమతి పత్రమును పొందిన తరువాత వెళ్ళవచ్చును అని ప్రకటించుటకు బదులు, అతడు అతి తేలికగా తూర్పు జర్మను దేశ పౌరులు పశ్చిమ ఐరోపా దేశాలను దర్శించుటకు అనుమతించబడుదురు అని ఒక ప్రకటన చేసెను. ఈ నిర్ణయాత్మకమైన విధానములో ఎప్పుడు మార్పు వచ్చిందని ఒక విలేఖరి అతనిని ప్రశ్నించినపుడు "నాకు తెలిసినంత వరకు ఈ మార్పులో ఎట్టి ఆలస్యము లేకుండా తక్షణమే అమలులోకి వస్తుందని స్కచేయిస్కీ జవాబిచ్చెను. అతడు ఆ విధంగా ప్రకటించిన కొన్ని నిమిషాలలోనే పశ్చిమ ఐరోపా దేశములకు వెళ్ళుటకు ప్రభుత్వము అనుమతిని ప్రకటించింది గనుక వారిని సరిహద్దులు దాటి వెళ్ళుటకు ద్వారములను తెరవమని ఒత్తిడి తీసుకొని వచ్చిరి.

ఒక పరిశ్రమకు గాని దేశమునకు గాని, వారి పక్షాన మాట్లాడుటకు కొంతమంది వ్యక్తులకు తరచుగా అధికారమును అప్పగిస్తారు. అయితే దేవుని కొరకు మాట్లాడే వారి విషయమేమిటి? బైబిలు ప్రవక్తలు ఏ అధికారమును వారు కలిగియున్నారు, బైబిలులో ఏ పుస్తకము వ్రాయని నాతాను ప్రవక్త బాప్తిస్మమిచ్చే యోహాను ప్రవక్త మరియు అవును చివరికి ఎలెన్ జి వైట్ ప్రవక్తల విషయములో వారు ఎటువంటి అధికారమును పొందియున్నారో ఈ వారం సబ్బాతుబడి పాఠములో పరిశీలించబోవుచున్నాము.

– డిశంబరు 5, సబ్బాతు దినమున, ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం నవంబరు 29

దేవుని అధికారమునకు మధ్యవర్తిత్వము వహించుట

ఏదైనా విషయమును గూర్చి మీ తరపున మాట్లాడుటకు ఎవరైనా ఒక వ్యక్తికి అనుమతి ఇవ్వకముందు మీకు నమ్మకమైన వారి కొరకు వెతకరా? మీరు ఎందు నిమిత్తము అతని లేక ఆమెను ఏర్పాటు చేసుకున్నారు. మీ అభిప్రాయమును ఎంతో నమ్మకముగా ఎట్లు వ్యక్తపర్చాలి అనే దానిని ముందుగా ఎన్నిక చేసుకొనిన వ్యక్తికి తెలిసియుండాలి.

నిర్గమ 2:11-15 మరియు నిర్గమ 3:1-3, 10-13 చదువుడి. దేవుని ప్రతినిధిగా మాట్లాడుటకు మోషే గొఱ్ఱెల కాపరిగా గడిపిన సమయము అతడిని ఏవిధముగా సిద్ధము చేసెను?

.....

మోషే తన జీవిత కాలమంతటిలో మొదటి 40 సం॥లు ఐగుప్తు దేశము అందించగల అత్యున్నత విద్యను అభ్యసించుటలో గడిచినది. అయితే ఆ విద్య అతడిని దేవుని ప్రవక్తగా పనిచేయుటకు సిద్ధము చేయలేదు. అటు తరువాత లోకము అందించే ఆకర్షణల నుండి వేరు చేయబడుటకు గొఱ్ఱెల కాపరిగా మరొక 40 సం॥లు అరణ్యములో జీవించెను. ఒక యువరాజుగా మోషే నేర్చుకున్న అనేక విషయాలను తన జీవితములో ఆచరించకుండా నేర్చుకొనుటకు అరణ్యములో గడిపిన తన జీవితము సహాయపడినది. ఐగుప్తు బానిసత్వము నుండి ఇశ్రాయేలు జనాంగమును విడుదల చేసి యుంచకముందు తాను ఎవరి పక్షమున మాట్లాడనైయున్నాడో ఆ దేవుని గూర్చి మోషే పూర్తిగా తెలిసికొనవలసి వచ్చెను.

నిర్గమ 4:10-16 చదువుడి. ప్రవక్తలు ఏవిధముగా పిలువబడిరి. వారు ఏ రీతిగా పనిచేయవలసి యున్నదనే విషయాలను గూర్చి దేవునికి మరియు మోషేకు మధ్య జరిగిన సంభాషణ నుండి ఏమి నేర్చుకొనగలము?

అహరోను మోషే పాత్రను పోషిస్తూ అతనికి వారసునిగా పనిచేయవలసి వచ్చినపుడు, దేవుని పాత్రను పోషించవలసినదిగా మోషే పిలువబడెను. (నిర్గమ 4:16; నిర్గమ 7:1 కూడా చూడుడి). దేవుడు మోషే అహరోనులతో చేసినట్లు ఆయన తన వర్తమానమును ప్రవక్తలకు ఇచ్చి తన ప్రజలకు దానిని అందించవలసినదిగా వారికి సహాయపడెను.

మోషే అంతకు పూర్వము అపజయము పొందినట్లుగా అతనికి తెలుసు. తన స్వజనులైన ఇశ్రాయేలీయులతో మోషేకు ఎదురైన ఘర్షణలో అతనికున్న అధికారము ఏమిటనే ప్రశ్న ఎదురైనది. (నిర్గమ 2:14) మోషేకు కలిగిన సంకోచమును దేవుడు అర్థము చేసుకున్నాడు. మోషేకున్న భయములను పోగొట్టుటకు చాలా సహనముతో దేవుడు వ్యవహరించెను. మోషేకున్న అన్ని సాకులు నివారణ చేయబడెను. అయినను మోషే దేవుని యొద్ద నుండి వచ్చిన పిలుపును ప్రతిఘటిస్తున్నాడు. మోషేకున్న భయములు అతనిని

అపనమ్మకములోనికి నెట్టివేసినవి. తన అసమ్మతిని ప్రదర్శించుట ద్వారా అతడిని ఉపయోగించుకొనుటకు దేవునికున్న సామర్థ్యమును ప్రశ్నించినట్టయినది. అట్టి తరుణములో సాకులు వెదకుచున్న మోషేను తన ప్రవక్తగా ముందుకుసాగిపొమ్మని దేవుడు ఆజ్ఞాపించెను (నిర్గమ 3:14-17).

మీరొక ప్రవక్త కాకపోవచ్చు. అయితే మీ జీవిత కాలములో ఏమి చేయమని దేవుడు మిమ్మును పిలిచెను? ఆ దేవుని పిలుపుకు సిద్ధపడుటకు మంచి మార్గము ఏది?

సోమవారం **నవంబరు 30**

యేసుకున్న అధికారము

యేసుకున్న అధికారమునకు మూలం ఏమిటి? ఈ అధికారమునకున్న రుజువు ఏమిటి? (మత్తయి 21:23-27; యోహాను 17:2 చూడుడి).

.....

యేసు బోధించుచుండగా యాజకులు ఆయన యొద్దకు వచ్చి, ఆయన చేయుచున్న పరిచర్యకు అధికారమును ఎవరిచ్చారో తెలుసుకొనవలెనని సాధికారముతో ఆయనను అడగడం మొదలు పెట్టారు. యేసు ఆ ప్రాంతీయ పాఠశాలలో గాని, రబ్బీలు విద్యనభ్యసించే సాంప్రదాయమైన పాఠశాలలో గాని లేక మరెక్కడ విద్యనభ్యసించలేదు. వారి ప్రశ్నలకు జవాబులిచ్చుటకు బదులుగా బాప్తిస్మమిచ్చు యోహాను ఏ అధికారముతో తన పరిచర్యను చేసాడో ఆ దిశగా తనను ప్రశ్నించే వారు చూచునట్లుగా యేసు వారిని నడిపించెను. దానికి వారు జవాబు ఇవ్వనందున యోహాను పరిచర్యకు దేవుని అధికారము వారు తిరస్కరించినట్లు, యోహాను వలెనె దేవుని ద్వారా పంపబడిన యేసుకు ఉన్న అధికారమును కూడా యాజకులు తిరస్కరించారు.

యేసుకున్న అధికారమును గూర్చి ఈ క్రింది వాక్యాలు ఏమి చెప్పాయి? మత్తయి 7:28,29; మార్కు 1:21-27; లూకా 8:22-25; లూకా 9:1; యోహాను 5:25-27; యోహాను 7:38.

మానవ జాతి సృష్టి కర్తగా యేసుకు సర్వాధికారము చెందును (యోహాను 1:3) ఆయనే రక్షకుడైనందున ఆయనకే అధికారము కలదు. (రోమా 3:24) ఆయనే దేవుని వాక్యమైయుండెను. యేసు భూమి మీద జీవించినపుడు ఆయన పరిచర్య చేసినపుడు, ఆయన కలిగియున్న దైవికమైన అధికారము మరెవ్వరికిని లేదు లేక మరెవ్వరూ వారంతట వారు అధికారమును ఉత్పత్తి చేసుకొనలేదు. యేసు తన బోధనల ద్వారా జనులను ఆశ్చర్యపర్చెను. "ఆయన అధికారముగల వాని వలె వారికి బోధించెను" (మత్తయి 7:29) యేసుకు మానవాతీతమైన అధికారము కలదని 4 సువార్తలలో వ్రాయబడెను. యేసు పాపములను క్షమించెను (మార్కు 2:10,11) దురాత్మలను వెళ్ళగొట్టెను (మార్కు 3:15) మానవులు

ఏమి ఆలోచించుచున్నారో ఆయనకు తెలుసు (యోహాను 2:24,25). ఆయన మృతులైన వారిని సజీవులుగా చేసెను. వారికి నిత్యజీవమును అనుగ్రహించెను. (యోహాను 10:28) మన విమోచకుడు భూమి మీద ఆయన జీవించినప్పుడు తండ్రియైన దేవుడు ఆయనకు అనుగ్రహించిన అధికారముతో పనిచేసెను. (యోహాను 17:2) యేసు తన తండ్రిమీద ఆధారపడి ఆయనకు సహకరించెను. (యోహాను 5:19) అన్ని సమయాలలో యేసును గూర్చి సాక్ష్యమిచ్చిన లేఖనాలను ఉదాహరిస్తూ బోధ చేసాడు. యేసు సంపూర్ణ అధికారమును కలిగియుండుటచే ఆయన తన అధికారమును, తన శిష్యులకు అప్పగించగలిగెను. (మార్కు 6:7) యేసు ఎవరి ద్వారా మాట్లాడెనో ఆ ప్రవక్తల ద్వారానే ఆయన దేవుని వాక్యమై యుండెననే సాక్ష్యమును అందించెను (ప్రకటన. 19:10).

యేసు ఇచ్చిన రుజువులున్నను, కొంతమంది జనులు ఆయనను తిరస్కరించిరి. ఆయనను నమ్ముటకు అన్ని కారణములున్నను అపనమ్మకమనే ఆ ఉచ్చులో పడకుండా ఏవిధంగా జాగ్రత్తపడవలెను?

మంగళవారం **డిశంబరు 1**

బైబిలు ప్రామాణికమైన అధికారము

బైబిలు గ్రంథము ప్రవచింపబడిన దైవావేశము వలన బయలుపర్చబడిన సంగతులతో ఉత్పత్తి అయినది. అది మానవ జీవితమునకు సంబంధించిన పెద్ద ప్రశ్నలకు జవాబులను ఇచ్చుటయే గాక, మానవ జాతికి దేవుడు తనను తాను బయలుపరచుకొనుటకు ఏకైక సాధనమైయున్నది. బైబిలు ద్వారానే మానవ జాతి ఉనికికి సంబంధించిన విషయాలను, దేవుని స్వభావమును, ఆయన చిత్తమును, మన జీవితముల యెడల ఆయనకున్న లక్ష్యములను గూర్చి మనము నేర్చుకొనగలుగుచున్నాము. సత్యమునకు బైబిలు ఒక బంగారు ప్రామాణికము వంటిది. బైబిలులో కనిపించుచున్న అధికారమునకు లోబడి మన జీవితానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకొనవలెను. అది క్రైస్తవలోక దృష్టికి పునాదియు, బయలుపర్చబడిన సమస్త సత్యమునకు మూలమైయున్నది. అది ఆచరణీయమైన క్రైస్తవ విశ్వాసమునకు మార్గదర్శి.

దేవుని వాక్యమును అంగీకరించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. తిరస్కరించినపుడు రాజైన యెహోయాకీము చేసినట్లు బైబిలును మంటల్లో కాల్చివేయనవసరము లేదు. (యిర్మియా 36:22-27 చూడుడి). దానిని మనము నమ్ముచున్నట్లు ప్రకటించుచూ అది మనకు సమస్యలను సృష్టించే విధముగా ఉన్నదని అలక్ష్యము చేయవచ్చును. దేవుని వాక్యమును కనుగొని దానిని అంగీకరించినపుడు రాజైన యోషీయా వలె మార్పు చెందినవారమై ఇతరులను దేవుని యొద్దకు నడిపించగలము (2రాజులు 22:10-13 చదువుడి).

నేడు అనేకులు లేఖనాలలో తప్పుల కొరకు వెదకుచూ బైబిలును అవహేళన చేయుటకు ప్రయత్నిస్తున్నారు. సమకాలిక కట్టుబాట్లకు బైబిలు దూరముగా ఉన్నట్లు కొందరు చూస్తున్నారు. శాస్త్రీయ లేక సాంస్కృతిక ధోరణికి బైబిలు విరుద్ధముగా ఉన్నదని అనేకమంది దానిని పరిహసించుచున్నారు.

క్రైస్తత్వములో బైబిలును వ్యక్తిగతముగా ఆధ్యాత్మిక ఎదుగుదలకు, వారి జీవితాలలో దిద్దుబాటు కలుగుట కొరకు అనుసరించుటకు బదులు, కొందరు తరచుగా ఏదో ఒక ప్రత్యేకమైన వేదాంతపరమైన వారి ఆలోచనలకు బలమును చేకూర్చే విధముగా బైబిలును ఉపయోగించుకొనుచున్నారు. మరికొందరైతే వారి అనుదిన జీవితముల మీద బైబిలుకు ఎటువంటి ఆచరణీయమైన అధికారము లేదని వాదిస్తూ ఆ ప్రకారముగానే బైబిలును వివరించుచున్నారు.

బైబిలుకున్న అధికారమును బహు సులువుగాను మరియు అదేదో ఒక సామాన్యమైన విషయముగాను పరిగణించి దానిని చదువుట మానివేయుట ద్వారా దానికున్న అధికారమును నిర్లక్ష్యము చేయుట ద్వారాను దానిని తిరస్కరించుచున్నారు. బైబిలును చదువుట ద్వారా మన జీవితములకు దానిని అన్వయించుకోవాలి.

ఈ క్రింద పేర్కొనిన పరిస్థితులలో నోటి మాట ద్వారా పలికిన దేవుని వాక్యముకున్న ప్రభావము ఎట్టిది? యిర్మియా 38:1-4; యోహాను 3:1-10; అపొ.కా. 16:25-34 చూడుడి.

పురాతన కాలములో లిఖిత రూపములో ఉన్న వర్తమానములు చాలా అరుదు. బహు ప్రియమైనవి. అన్నిటికన్నా ముఖ్యముగా ఎక్కువమంది చదువగలిగిన వారు కాదు. అందుచేత దేవుని వాక్యమును నోటి మాట ద్వారా తన ప్రవక్తలతో ప్రజలకు దేవుడు పంపించేవాడు.

పరిశుద్ధాత్మ శక్తి ద్వారా అది నోటి మాట రూపములోను లేక లిఖితరూపములోను అందించబడిన దేవుని వాక్యము జనుల హృదయములోనికి చొచ్చుకొని పోయి వారి పాపములను బయలుపరచి వారిలో దిద్దుబాటును కలిగించి పునరావాసము కలుగజేయబడేది. మనము మారుమనస్సు పొంది దేవునికి విధేయులమై జీవించాలనే దేవుడు మనలను పిలిచాడు. (అపొ.కా. 5:29; హెబ్రీ 4:12 చూడుడి) వారి జీవితాల మీద దేవుని వర్తమానము పని చేసే విధానము అంటే ఇష్టము లేకనే అనేకులు దానిని తిరస్కరించుచున్నారు.

బుధవారం డిశంబరు 2

వ్యవస్థాపరమైన అధికారము

హోషేయ12:13 ప్రకారము "ఒక ప్రవక్త ద్వారా యెహోవా ఇశ్రాయేలీయులను ఐగుప్తు దేశములోనుండి రప్పించెను. ప్రవక్త ద్వారా వారిని కాపాడెను" (హోషేయ 12:13) దేవుని ప్రజలను సంరక్షించుట వారికి మార్గనిర్దేశము చేయుట అనునది ఒక ప్రాముఖ్యమైన, వ్యవస్థాపరమైన ఆకారమునిచ్చి పనిచేసే బాధ్యతను బైబిలు ప్రవక్తలు నిర్వహించేవారు.

దేవుడు తన ప్రజలు ఆయన నాయకత్వము క్రింద నడిపింపబడాలను చేసే వ్యూహరచనలన్నింటిలోను తన ప్రవక్తల పాత్రలను బహు కీలకమైనదని ఈ వాక్యాలను చదివినచో చూడగలుగుదుము (న్యాయా 4:4-8; 2దినవృ 20:14-17; నిర్గమ 12:1-3; ద్వితియో 1:9-16 చదువుడి) యుద్ధ సమయములలోను, విపత్తులు సంభవించినపుడు ప్రవక్తల ద్వారానే దేవుడు తన ప్రజలు ఏ దిశగా వెళ్ళాలో నిర్దేశించి వారిని ప్రోత్సహించి వారికి, నాయకులకు ఒక నిరీక్షణను కలుగజేసేవారు. ఆవిధముగానే యెహెజ్కేలు మరియు దెబోరా ద్వారా దేవుడు పనిచేసెను. పండుగల విషయములోను, దేవుని ఆరాధించే విషయములోను ప్రవక్త ద్వారానే వారికి మార్గనిర్దేశము చేసేవాడు (నిర్గమ 12:1-3) ఇతర సమయములలో ఇశ్రాయేలు దేశమునకు సంబంధించిన పరిపాలన విషయాలను దేవుడు ప్రవక్తలతో మాట్లాడేవాడు. క్లుప్తముగా చూస్తే ఇశ్రాయేలీయుల జీవితాలలో ఎన్నిక చేయబడిన తన ప్రవక్తల ద్వారానే నడిపించాడు.

తొలి క్రైస్తవ సంఘములో వ్యవస్థాపరమైన సంఘ నాయకత్వము విషయములో ప్రవచన సార వరము సహాయపడిన కొన్ని ప్రత్యేక సందర్భాలు ఏమిటి? అపొ.కా. 6:1-7; 1కొరింథి 5:1-5; 1కొరింథి 7:10-16; తీతు 1:5 చదువుడి.

ఒక నూతన వ్యవస్థను ఏవిధముగా నిర్వహించాలో తెలియజేసే చేతి పుస్తకము మాన్యువల్ సహాయము లేకుండా బహిరంగముగా కనిపించే నాయకుడు లేకుండా ఆరంభించినట్లు ఊహించుకొనుడి. అటువంటి వ్యవస్థ తప్పనిసరిగా తీవ్రమైన సవాళ్ళను ఎదుర్కొనవలసి వస్తుంది. ఒక విధంగా ఇటువంటి పరిస్థితులోనే తొలి క్రైస్తవ సంఘము ఉన్నది. యేసు పునరుత్థానుడైన తరువాత పరలోకమునకు ఆరోహణమాయెను. ఇక ఆయన తన శిష్యులతో భౌతికముగా లేడు. ఆయన యొద్ద నుండి వారికి చాలా స్పష్టమైన ఆదేశము ఇవ్వబడెను. "మరియు మీరు సర్వలోకానికి వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి" (మార్కు 16:15) అప్పటికే 12 మంది అపొస్తలులు ఎన్నిక చేయబడినను వారు తమ సేవను ఆరంభించుటకు స్పష్టమైన వ్యవస్థలతో కూడిన విధానము వారికి లేకపోయెను.

తొలి క్రైస్తవ సంఘములో అవినీతిని, నాస్తికత్వమును గుర్తించి వాటిని ఖండించి సువార్త చేయుటకును, సువార్త సేవ చేయుటకు అవసరమైన సంఘ వ్యవస్థ లేకపోవడము వంటి అనేక సవాళ్ళను సంఘము ఎదుర్కొనెను. యదార్థముగా చూచినచో సంఘములో

ప్రవచన సారవరము క్లిష్టమైన పాత్రను పోషించి సంఘమును కాపాడుటలోను సంరక్షించుటలో సహాయపడెను. (అపొ.కా. 13:1,2) ఆదిమ సంఘము క్రమపర్చబడిన వ్యవస్థగా ప్రారంభించబడుటకు ప్రవచన సారము సహాయపడని యెడల అది తన సువార్త ప్రచార సేవలో ఏవిధముగా ముందుకు వెళ్ళగలిగేదో ఊహించుకొనుటకు సాధ్యపడని విషయము.

క్రమపర్చబడిన వ్యవస్థాపరమైన మనము అనగానే కొందరు చాలా సందేహములను వెలిబుచ్చుతారు. సవాళ్ళు ఎన్ని ఉన్నప్పటికి క్రమపర్చబడిన సంఘమునకునన అనుకూలతలు ఏమిటి? అట్టి వ్యవస్థలో నీవు భాగస్వామ్యము కావడము వలన ఏమి ఇవ్వగలము లేదా ఏమి పొందగలవు?

గురువారం **డిశంబరు 3**

ధర్మశాస్త్ర సంబంధమైన మరియు ధర్మశాస్త్ర సంబంధము కాని ప్రవక్తలు

1దినవృ 29:29 మరియు 2దినవృ 9:29 చదువుడి. ఈ రెండు వాక్యాలలో పేర్కొన్న కొందరు ప్రవక్తలను గూర్చి మీరేమి గమనించారు?

నాతాను, గాదు, అహియా మరియు ఇద్దోకు వంటి అనేకమంది గుర్తింపు పొందిన ప్రవక్తలు ఉన్నప్పటికి వారు వ్రాసిన పుస్తకములు బైబిలు గ్రంథములో భాగములుగా చేర్చబడలేదు.

1 రాజులు 11:29–39; లూకా 7:28 చదువుడి. ధర్మశాస్త్ర సంబంధముగాని ప్రవక్తల అధికారమును గూర్చి ఈ వాక్యాలు ఏమి బోధిస్తున్నవి?

.....

కొందరు ప్రవక్తల వర్తమానములను బైబిలులో చేర్చబడుటకు, మరికొంతమంది ప్రవక్తల వర్తమానాలను బైబిలులో చేర్చబడకుండా ఉండుటకును దేవుడెందుకు అనుమతించెనో మనకు తెలియదు. అయితే బైబిలులో చేర్చబడని ధర్మశాస్త్రపరములు అనగా లేఖనాలు కూడా దైవావేశము వలన వ్రాయబడినవే. ఆత్మీయ వరములు అనగా ప్రవచించు కృపావరముతో సహా అన్నియు అంత్యదినము వరకు కొనసాగుతూనే ఉంటాయని బైబిలు బోధించుచున్నది. బైబిలు ఖాతాలో లేని చట్ట సంబంధము కాని ప్రవక్తలు ఉంటారని బైబిలు ప్రవచించుచున్నది.

"క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుపుటకును కొందరు నియమింపబడిరి" (ఎఫెసి 4:12,13) యెహోవా యొక్క భయంకరమైన ఆ మహాదినము రాకముందు వరకు ఉండును (యోవేలు 2:31).

దావీదు వ్యభిచారము, హత్య చేసిన తరువాత దేవుడు ప్రవక్తయైన నాతానును పంపి హెచ్చరించెను (2సమూ 12:7–14) నాతాను ఒక ప్రవక్తగా బైబిలు పుస్తకాలలో ఒకదానినైనా వ్రాయకబోయినను దావీదు నాతానుకున్న అధికారమును ప్రశ్నించలేదు.

ఏలయనగా ప్రవక్త యొక్క రచనలు దైవావేశము వలన కలిగినవే. అవి బైబిలులో చేర్చబడవచ్చు లేక చేర్చబడకపోవచ్చు. ఏది ఏమైనా చట్ట సంబంధమైన ప్రవక్తలు కాకపోయినను ముఖ్యముగా బైబిలు కాలము తరువాత వచ్చిన ప్రవక్తలు మరి ముఖ్యముగా నవీన కాలపు ప్రవక్తిని యైన ఎలెన్ జి వైట్ కూడా బైబిలు సంబంధమైన అధికారము కలిగినవారుగా చూడబడిరి. వారి వర్తమానాలు బైబిలు ప్రకారము ఉన్నవో లేవో అనే విషయములో పరీక్షింపబడాలి. అదే విధముగా విశ్వాసమునకు, సిద్ధాంతము కొరకు బైబిలు మూలమైయుండగా ఈ నవీన ప్రవక్తిని వర్తమానాలు వాటి స్థానములో ఉండేవిధముగా చూడకూడదు.

ఎలెన్ వైట్ ఈవిధముగా వ్రాసెను "మన ప్రభువు మనలను బైబిలు చదవమని వాక్యము స్థానములో అధిక వెలుగునిచ్చే వేరొక దేవుని వాక్యమును ఆయన ఇవ్వలేదు. ఇపుడు ఇవ్వబడిన ఈ వెలుగు కలవరము చెందిన మనస్సులను దేవుని వాక్యము చెంతకు నడిపించుటకు ఉద్దేశించినది. దీనిని చదివి గ్రహించినచో అది ఆత్మకు జీవ రక్తము వంటిదిగా ఉండును" – ఎన్నిక చేయబడిన వర్తమానములు పుస్తకము 3, పుట 29. ఆమె చెప్పిన ఈ మాటలను సంఘముగా ఎంత శ్రద్ధగా గైకొనుచున్నాము?

శుక్రవారం **డిశంబరు 4**

అదనపు అధ్యయనము- అధికారముతో మాట్లాడుట

మనతో ప్రవక్తలు అధికారముతోను, సందర్భ సహితముగాను మాట్లాడిరి. ఆ పని నిమిత్తమై వారు దేవుని చేత ఎన్నిక చేయబడిరి. వారిలో కొందరు ధర్మశాస్త్ర సంబంధమైన అనగా వారు వ్రాసిన పుస్తకములు బైబిలులో చేర్చబడిన ప్రవక్తలు కాగా కొంతమంది ప్రవక్తల రచనలు బైబిలులో చేర్చబడలేదు (ధర్మశాస్త్ర సంబంధమైనవి కానందున) ఈ ప్రవక్తలు బైబిలు కాలము తరువాత (అనగా నూతన నిబంధన కాలము తరువాత ఉన్నవారు) వారి రచనలు బైబిలులో చేర్చబడలేదు. అయితే ప్రవక్తలందరూ దైవావేశమువలన వ్రాసినవారే. వారి రచనలపై కూడా దైవాధికారి ముద్ర ఉంటుంది.

ఎలెన్ వైట్ బైబిలు కాలము తరువాత వచ్చిన ప్రవక్తల గుంపులో చేర్చబడెను. అయినప్పటికి ఎడ్వంటిస్టు వారు ఆమె రచనలు బైబిలుకు అదనముగా ఇవ్వబడినవని పరిగణించరు. ఆమె రచనలు సందర్భసహితముగాను అధికారముతో మాట్లాడినను ఆమె ఈవిధముగా ఇచ్చినందున "నేను వ్రాసే ఈ వర్తమానాలు, నేనిచ్చే సాక్ష్యములు నాకు ప్రభువు ఇచ్చినందున నేను మీకిస్తున్నాను. నా సొంత భావాలతో ఒక్క వర్తమానమును కూడా వ్రాయను. వ్రాసిన వన్నియు దర్శనములో దేవుడు నాకు తెరచి చూపించినవే –

అమూల్యమైన వెలుగు కిరణములు సింహాసనము నుండి ప్రకాశించుచున్నవి" –ఎన్నిక చేయబడిన వర్తమానములు పుస్తకము 1 పుట 29.

బైబిలును స్థిరపరచుచు, పాపమునకున్న నిజస్థితిని యేసు – మన నిత్యజీవమునకు నిరీక్షణయైన ఆయన అవసరమును తెలియజేస్తూ ఆమె రచనలు సాగినవి. ఎందరైతే విశ్వాసముతో ఆయన కృప ద్వారా నిత్య జీవాన్ని కోరుకుంటారో అట్టి వారికి ఆమె వర్తమానాలు ఎంతో శక్తివంతముగా ఉండును.

దేవుని వర్తమానాలు ఆమె ద్వారా అనుగ్రహింపబడినందున మంచికిని చెడుకును మధ్య జరుగుచున్న యుద్ధమును చూడగలుగుచున్నాము. పరలోకములో లూసిఫరు పతనముతో ఆరంభమైన ఈ యుద్ధము అంత్యకాలము వరకు కొనసాగుచునే యున్నది. సాతానుని, వెంబడిస్తున్న దూతలతో పాటు పాపము మరియు దుర్మార్గము నాశనము చేయబడే వరకు యుద్ధము కొనసాగును. అంత్యకాలమునకు సంబంధించిన సందర్భము విషయములో బైబిలు సూచించు నియమములను గూర్చి మతపరమైన స్వేచ్ఛ కున్న ప్రాధాన్యతను గూర్చి, అవినీతిని గురించి, కడవరి కాలములో జరుగు వాటిని గూర్చి ఆమె తన రచనల ద్వారా హెచ్చరించెను. ఆమె పదియాజ్ఞలను ఎత్తి చూపించి దాని ప్రాధాన్యతను గూర్చి, మృగము యొక్క ముద్ర వంటి విషయాలు ఆమె రచనలకు సంబంధించినవి కాదు. అయితే ఆమె రచనలు ఆశ్చర్యకరమైన విషయాలను బయలు పరచుచున్నవి.

క్రైస్తవ జీవిత విధానము గూర్చి ఆమె రచనల ద్వారా నొక్కి చెప్పెను. ఆత్మీయత ఆరోగ్యము, విద్య, కుటుంబ బాంధవ్యములు, పిల్లలను పెంచుట, నీతిగా జీవించు వంటి అనేక విషయాలు ఆమె వ్రాతల ద్వారా అందుకున్న వారిలో అనేకులు వారి జీవిత విధానము మార్చుకొని మంచి జీవిత అనుభవములోనికి వెళ్లిరి.

ఎలెన్ జి వైట్ వ్రాసిన వర్తమానములు బైబిలులో చేర్చబడలేదు. అయితే ఆమెను దేవుడు ఉపయోగించుకొని ఈ లోక చరిత్ర అంతిమ దినాలలో జీవించుచున్న విశ్వాసులకు ఆమె రచనలు మార్గనిర్దేశనము చేయుచున్నవి. ఆమె రచనలు సందర్భసహితముగాను ప్రవచించే అధికారముతో మాట్లాడినవి.

❋✶❋